విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

మంగళవారం 10, డిసెంబరు 2024 | 8 పేజీలు

ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి: కలెక్టర్

విశాలాంధ్ర-రాయచోటి: ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్ష తన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారంపై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నా రు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్‌ను ప్రభుత్వం సీరియస్‌గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యత గా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే

-2లో

రెవెన్యూ సదస్సులతో..

భూ సమస్యలు పరిష్కారం

అభివృద్ధిపై చర్చకు సిద్ధమా- పులివెందులా, కడప ఎక్కడైనా సిద్ధం

మాజీ సీఎం జగన్‌కు మంత్రి సవితమ్మ సవాల్

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి సవితమ్మ సవాల్ విసిరారు. అభివృద్ధి విషయంలో చర్చకు సిద్దపడాలని పులివెందులా, కడప ప్లేస్ ఎక్కడైనా సరే సిద్ధం కావాలని ఆమె డిమాండ్ చేశారు. జగన్‌మోహన్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాకుండా తన కేసుల మాఫీ కోసం ఢిల్లీ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారని ఆమె ఎద్దేవా చేశారు. జగన్ సొంత నియోజకవర్గం పులివెందులలో నీటి సమస్య ఉన్నప్పటికీ తన పదవీకాలం ఐదేళ్లలో పట్టించుకోలేదని తాము ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి ఈ సమస్యకు పరిష్కారం చూపుతామని ఆమె ప్రకటించారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా చేపట్టిన రెవెన్యూ సదస్సుల ద్వారా 45రోజుల వ్యవధిలో రైతుల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎస్.సవితమ్మ పేర్కొన్నారు. కమలాపురం మండలం చిన్నచెప్పలి గ్రామ ప్రాంగణంలో సోమవారం జరిగిన రెవెన్యూ సదస్సులో మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. స్థానిక ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి కూడా పాల్గొన్నారు. తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందేశాన్ని మండల తాహసీల్దార్ శివరామి రెడ్డి చదివి వినిపించారు. మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 33 రోజుల పాటు సుమారు 17వేల గ్రామాల్లో కొనసాగనున్న రెవెన్యూ సదస్సుల ద్వారా కర్షకుల భూ సమస్యల పరిష్కారమే అజెండాగా ప్రభుత్వం నిర్ణయించిందని గుర్తుచేశారు. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేయగా ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ సీమల అభివృద్ధికి నిధులు కేటాయించిందని గుర్తుకు

-2లో

అంతర్రాష్ట్ర ద్విచక్ర వాహనాల..

దొంగలు అరెస్టు

- 65 లక్షల విలువ చేసే, 37 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

: జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ వెంకటాద్రి

విశాలాంధ్ర-రాయచోటి: రాయచోటిలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం పరేడ్ మైదానంలో, జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా అదనపు ఎస్పి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పి మాట్లాడుతూ నల్లగుట్లపల్లి గ్రామం, సీటిఎం పంచాయతీ మదనపల్లికు చెందిన బత్తుల వినోద్, మరో ముగ్గురి నుండి, 65 లక్షల రూపాయలు విలువ చేసే 37 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేశామన్నారు. మోటార్ సైకిల్స్ దొంగతనం చేసిన నలుగురిలో ముగ్గురు 18 సంవత్సరాలలోపు (మైనర్లు)గా ఉన్నట్లు తెలిపారు. వివరాలలోకి వెళితే.... అన్నమయ్య జిల్లాలో గత కొద్ది నెలలుగా మోటార్ సైకిల్స్ దొంగతనం కావడంతో సదరు దొంగలను పట్టుకోవడానికి సవాల్‌గా స్వీకరించిన అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, రాయచోటి డీఎస్పీ యం.ఆర్ కృష్ణమోహన్, వాయల్పాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ జె.ప్రసాద్ బాబుల పర్యవేక్షణలో, వాయల్పాడు స్టేషన్ ఎస్ఐలు చంద్రశేఖర్, శ్రీహరిలు,

-2లో

బాధితులకు న్యాయం చేయండి: కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రజా ఫిర్యాదులపై వచ్చిన అర్జీలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు తగు న్యాయం చేయాలని కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి అధికారులకు ఆదేశించారు ప్రజా సమస్యలు పరిష్కరించు ప్రజా సమస్య పరిష్కార వేదికను కడప నగరపాలక సంస్థ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు నగరపాలక శాఖధిపతిలో,అధికారులతో కలిసి నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ అధికారులను అర్జీదారుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహించరాదని ఆదేశించారు. ఆయన సూచించినట్లు, సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పారదర్శక విచారణ చేయడం ద్వారా, అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా నిర్ణీత గడువులోపే పరిష్కరించాల్సిన

-5లో

తహసీల్దార్ ఎదుట...

మాజీ సైనికుడు ఆత్మహత్యాయత్నం

అధికారుల నిర్లక్ష్యంతో విసిగిపోయానని ఆవేదన

విశాలాంధ్ర- మదనపల్లె :- ఏళ్ల తరబడి ఆఫీసుల చుట్టూ తిరిగినా, అధికారుల కాళ్లా వెళ్ళా పడిన ఆ మాజీ సైనికుడికి న్యాయం జరగలేదు. పక్షవాతంతో అనారోగ్యం బారిన పడిన ఆ మాజీ సైనికుడు తన చావుతోనైనా మరొకరికి న్యాయం జరుగుతుందన్న ఆవేదనతో తహశీల్దార్ ఎదుటే గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నా నికి పాల్పడ్డాడు. ఈ సంఘటన సోమవారం మదనపల్లె పట్టణంలో చోటు చేసుకుంది. బాధితుడి కథనం మేరకు.. మదనపల్లె పట్టణం, భువనేశ్వరి నగర్ లో నివాసం ఉంటున్న లేట్ గుర్రప్ప కుమారుడు ఆర్. రామచంద్ర (63) 1983లో దేశ భద్రత కోసం సైన్యంలో చేరాడు. సుమారు 22 ఏళ్ల పాటు సైన్యంలో పనిచేసి 2005లో రిటైర్డ్ అయ్యారు. ప్రభుత్వం మాజీ సైనికులకు కొంత భూమిని కేటాయించడం లో భాగంగా రామచంద్రకు మదనపల్లి మండలం, వెంకప్పకోట గ్రామపంచాయతీ నందు సర్వేనెంబర్ 89 లో 2.30 ఎకరాల భూమిని కేటాయించి పట్టా, పాసుబుక్కులు ఇచ్చింది. ఆ భూమిలో కొన్నాళ్లపాటు సాగు చేసుకున్న రామచంద్ర బ్యాంకు లోను కూడా తీసుకున్నాడు. 2020 లో పక్షవాతం రావడంతో వైద్య చికిత్సలు చేయించుకుంటూ ఇంటిపట్టునే ఉన్నాడు. ఇదిలా ఉండగా 2023 మార్చిలో భూమిని ఆన్లైన్ నుంచి తప్పించి, వన్ బి లేకుండా చేశారు. అనంతరం చదును చేసేందుకు భూమి వద్దకు వెళ్లిన మాజీ సైనికున్ని రెవెన్యూ అధికారులు అడ్డుకుని భూమి నీది కాదని వెనక్కి పంపించారు. దీంతో ఆ మాజీ సైనికుడు అధికారుల చుట్టూ పలు దఫాలుగా తిరిగాడు. సీఎంవో పేషీకి

-2లో

జిజిహెచ్‌లో సభ్యత్వ నమోదు కార్యక్రమం...

విశాలాంధ్ర-కడప : సోమవారం నాడు రిమ్స్ జనరల్ హాస్పిటల్ నందు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ నాన్ గెజిటెడ్, గెజిటెడ్ అధికారుల సంఘం నగర అధ్యక్షుడు, కె. చిన్నయ్య, జాయింట్ సెక్రటరీ సుహాసిని, విజయకుమార్, ప్రమీలా దేవి, డాక్టర్. సంపత్ కుమార్, శారదా పంకజం పాల్గొన్నారు.

..దొంగలు అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి) వాయల్పాడు పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి పక్కా సమాచారం మేరకు ఆదివారం తెల్లవారు జామున ఉదయం 4 గంటలకు మూడు రోడ్ల కూడలి వాయల్పాడు రైల్వే స్టేషన్ దగ్గర, మదనపల్లి-తిరుపతి రోడ్డులో వాహనాలు తనిఖీ చేయుచుండగా, మదనపల్లె వైపు నుండి రెండు మోటార్ సైకిల్స్‌లో నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా రావడం చూసి వారిని పట్టుకుని విచారించగా, వారి విచారణలో సదరు నలుగురు వ్యక్తులు జల్సాలకు అలవాటుపడి వాయల్పాడు పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు మోటార్ సైకిల్‌తో పాటు, అన్నమయ్య జిల్లా చుట్టుపక్కల జిల్లాలైన చిత్తూరు, తిరుపతి జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రంలో మొత్తం 37 మోటార్ సైకిల్స్ దొంగతనం చేశామని వారు ఒప్పుకున్నారని, వారి వద్ద నుండి 37 మోటార్ సైకిల్స్ ను రికవరీ చేసి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీటి విలువ సుమారు 65 లక్షల రూపాయలు ఉంటుందని వివరించారు. మోటార్ సైకిల్స్‌ను రికవరీ చేయడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను అందరినీ జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) యం. వెంకటాద్రి ప్రత్యేకంగా అభినందించి నగదు ప్రోత్సాహాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాయచోటి డీఎస్పీ యం.ఆర్. కృష్ణమోహన్, ఎస్బి సీఐ ఏ.సత్యనారాయణ పాల్గొన్నారు.

..భూసమస్యలు పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి) తెచ్చారు. ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ఆ దిశగా ముందుకు సాగుతోందని వివరించారు. సచివాలయాల సిబ్బంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ దక్కేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ప్రభుత్వ పథకాలను వల్లె వేశారు. ఎమ్మెల్యే చైతన్య మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో నిలపాలన్నదే తమకర్తవ్యమని నొక్కి వొక్కానించారు. కడప సమీపంలో, చింతకొమ్మదిన్నె, పెండ్లిమర్రి, వల్లూరు మండలాల పరిధిలో వైసీపీ బూబోళ్లు నిరుపేదలను నిండా ముంచారని ఎమ్మెల్యే మండిపడ్డారు. సుమారు రూ.25కోట్లతో అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ఎమ్మెల్యే వివరించారు. ప్రజాప్రతినిధుల ద్వారా అందిన ప్రజా వినతులపై సంబంధిత శాఖల అధికారులు తక్షణం స్పందిం చడం ద్వారా ప్రభుత్వ ప్రతిష్ట పెరిగేలా చూడాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారీ తనంతో పనిచేయడం ద్వారా మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవా లని సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అతిదిసింగ్, ఆర్డీఓ జాన్ ఇర్విన్, మండల ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ బాలు, ల్యాండ్ సర్వే ఏడీ మురళీకృష్ణ, ఎంపీడీవో జ్యోతి, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనజీవామృతం ద్వారా పంటల దిగుబడిని పెంపొందించవచ్చు

విశాలాంధ్ర-గాలివీడు: ఘన జీవామృతం ద్వారా పంటలు దిగుబడిని పెంపొందించవచ్చుని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ వెంకట రమణ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అరవీడు పంచాయ తీలో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘనజీవామృతం ద్వారా ఇప్పటివరకు ఏ పంట పెట్టకుండా ఖాళీగా ఉన్నా భూములలో ఈ విధానాన్ని పాటించినట్లయితే భూమి సారవంతమై అధిక దిగుబడులు వస్తాయని తెలిపారు. విత్తన శుద్ధి చేయడం వల్ల కూడా కరువు ప్రాంతాలలో నీటి తడులు లేకుండా పంటను పండించవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో డిజిటల్ ఇంచార్జ్ నరసింహ, మండల ఇంచార్జ్ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

సమయపాలన తప్పనిసరి

సచివాలయ సిబ్బంది హాజరు యాప్‌లో మార్పులు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించా ల్సిందేనని కూటమి ప్రభుత్వం సూచించింది. ఉద్యోగుల దగ్గర ఉండే యాప్‌లో ఉదయం, సాయంత్రం హాజరు నమోదుకు మార్గదర్శకాలిచ్చిం ది. ఈ మేరకు యాప్‌లో కొన్ని మార్పులు చేశారు. జీఎస్‌డబ్ల్యుఎస్ అటెండెన్స్ యాప్ వెర్షన్ 2.2లో ఉదయం 10.30 గంటలలోపు మాత్రమే హాజరు తీసుకుంటుంది. సాయంత్రం 5 తరువాత ఖచ్చితంగా బయోమెట్రిక్ వేయాల్సిందే. అలా వేస్తేనే ఒక రోజు పూర్తి వేతనం వస్తుందని, ఎవరైనా ఉద్యోగి ఉదయం ఒకసారి హాజరు నమోదు చేసి సాయంత్రం వేయకపోతే ఆ రోజు క్యాజువల్ లీవ్ (సీఎల్)గా పరిగణిస్తారని అధికారులు చెబుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి చేశారు. అది కూడా ఫేస్ రికగ్నైజ్డ్ అటెండెన్స్ ఉండేది. ఉదయం 9, మధ్యాహ్నం 2, సాయంత్రం 5 గంటలకు హాజరు వేయాలి. మూడుసార్లు బయోమెట్రిక్ హాజరు అనడంతో సచివాలయ ఉద్యోగులు ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం ఈ హాజరు విషయంలో మార్పులు చేసింది. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల అటెండెన్స్‌యాప్‌లో మధ్యాహ్న సమయం తొలగిం చారు. సచివాలయ ఉద్యోగులు చాలా మంది ఉదయం 11 గంటలు దాటితే కానీ విధులకు హాజరుకావడం లేదని, పైగా సాయంత్రం 5 గంటలకు ముందే వెళ్లిపోతున్నారన్న ఫిర్యాదుల నేపథ్యంలో ప్రభుత్వం సమయపాలన ఆంక్షలు విధించినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే క్షేత్ర స్థాయిలో విధులు నిర్వహించాల్సిన ఉద్యోగులు వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శులు, వ్యవసాయశాఖ సహాయకులు, విద్యుత్ లైన్‌మెన్‌ల విషయంలో హాజరు నిబంధన ఇబ్బందికరంగా మారింది. అటువంటి వారి విషయంలో మినహాయింపు ఇవ్వాలని కోరుతు న్నారు. ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్నామని అధికారులు చెబుతున్నారు. ఎర్రగుంట్ల అర్బన్ పరిధిలో 9 రూరల్ పరిధిలో 14 సచివాలయాలు ఉన్నాయి.

ప్రదీప్ కుమార్‌కు వైవీయూ డాక్టరేట్

విశాలాంధ్ర-కడప వైవీయూ : యోగి వేమన విశ్వవిద్యా లయం అప్లైడ్ మ్యాథమెటిక్స్ శాఖ పరిశోధకులు బి.ప్రదీప్ కుమార్‌కు వైవీయూ డాక్టరేట్ ను ప్రదానం చేసింది. అప్లైడ్ మ్యాథ మెటిక్స్ శాఖ సహ ఆచార్యులు డా.ఎస్.సునీత పర్యవేక్షణలో 'రేడియేషన్ ఎం.హెచ్డీతో హైబ్రిడ్ నానోఫ్లూయిడ్స్ ఉష్ణ బదిలీ విశ్లేషణ(హీట్ ట్రాన్స్ఫర్ అనాలిసిస్ ఆఫ్ హైబ్రిడ్ నానో ఫ్లూయిడ్స్ విత్ రేడియేషన్ అండ్ ఎంహెచ్డీ' అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఆయనకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కె.ఎస్.వి.కృష్ణారావు ప్రకటించారు. ప్రదీప్ కుమార్ రాసిన పరిశోధన వ్యాసాలు పలు జాతీయ జర్నల్ లలో ప్రచురితమయ్యాయి. అప్లైడ్ మ్యాథమెటిక్స్‌లో డాక్టరేట్ పొందిన ఈయనను వైవీయూ వీసీ ఆచార్య కె.కృష్ణారెడ్డి, కులసచివులు ఆచార్య. పి.పద్మ, ప్రధానాచార్య లు ఎస్.రఘునాథరెడ్డి, అప్లైడ్ మ్యాథమెటిక్స్ శాఖ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు, మిత్రులు అభినందించారు.

శబరిమల యాత్రకు బయలుదేరిన గొందిపల్లి అయ్యప్ప స్వాములు

విశాలాంధ్ర వేముల : వేముల మండలం లోని స్థానిక గొందిపల్లి గ్రామంలో మండల దీక్ష పూర్తి చేసుకుని అయ్యప్ప స్వామి భక్తులు హరిహర పుత్రుని దర్శనార్థ మై ఇరుముడులు కట్టి శబరిమల యాత్రకు బయలు దేరారు. సోమవారం వేకు జామునే గొందిపల్లెలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఇరుముడులు కట్టి అనంతరం శబరిమలైకు బయల్దేరి వెళ్లారు. గురు స్వాముల చేత స్వాములకు ఇరుముడులు కట్టించుకొని , గట్టిగా అయ్యప్ప భక్తులు శరణు ఘోష చెప్పుకుంటూ శబరి యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు అయ్యప్ప స్వామి భక్తులు, ఇతర గ్రామల ప్రజలు అయ్యప్ప స్వాము లకు శుభాకాంక్షలు తెలియజేశారు. అయ్యప్ప స్వామి దర్శన భాగ్యాన్ని భక్తులకు కల్పించాలని ప్రజలు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చంద్రశేఖర్ రెడ్డి స్వామి, గంగిరెడ్డి స్వామి, గంగాధర్ స్వామి, రామచంద్రస్వామి, అశోక్ స్వామి,ఉమాకాంత్ స్వామి, గంగాధర్ యాదవ్ స్వామి మండల పరిధిలోని స్వాములు భక్తులు, గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

... మాజీ సైనికుడు ఆత్మహత్యాయత్నం

(మొదటి పేజీ తరువాయి) వెళ్ళి మొరపెట్టుకున్నాడు. మాజీ సైనికునికి ఇచ్చిన భూమిని తిరిగి అతనికి అప్పగించాలని, స్పెచ్ ఇచ్చి, ఆన్లైన్ లో తిరిగి చేర్చాలని సిఎంఓ నుంచి అధికారులకు ఆదేశాలు వచ్చాయి. అప్పటినుంచి సబ్ కలెక్టర్, తాసిల్దార్ ల చుట్టూ తిరుగుచున్న ఇంతవరకు అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. దీంతో సోమవారం మదనపల్లె తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లిన మాజీ సైనికుడు రామచంద్ర తాసిల్దార్ ఖాజాబీని నిలదీశారు. తనకు పని జరగందే ఇక్కడ నుంచి వెళ్లనని, చావనైనా చస్తానని తేగేసి చెప్పాడు. దీంతో ఆమె పోలీసులకు సమాచారం అందించింది. ఒకటో పట్టణ ఎస్ఐ శివకుమార్ సిబ్బందితో తహశీల్దారు కార్యాలయానికి చేరుకోవడంతో తన పని చేయకపోగా పోలీసులను పిలిపిస్తారా అని వెంట తెచ్చుకున్న బ్లేడు, కత్తితో అందరిముందు గొంతు కోసుకుని ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. అప్రమత్తమైన పోలీసులు వెంటనే బాధితున్ని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్స అందించారు. ఈ విషయమై ఎస్ఐ శివ కుమార్ ను వివరణ అడగా చాలా సున్నితమైన సమస్య అని, పై అధికారులు దృష్టికి తీసుకున్న తర్వాత ఏం చేయాలన్నది నిర్ణయిస్తామన్నారు.

అనంతరం తహశీల్దారు ఖాజాబీని వివరణ కోరగా 2023లో భూమి సర్వే చేసినప్పుడు భూమి ఎవరైతే చూపారో వారి భూమి వివరాల మాత్రమే ఆన్లైన్ లో చేర్చరన్నారు. ఆ సమయంలో వీరు అందుబాటులో లేక భూమిని చూపకపోవడంతో వారి భూమిని బ్లాక్ లిస్టులో పెట్టారని తెలిపారు. మాజీ సైనికుడి పెట్టుకున్న అర్జీ ప్రకారం తిరిగి ఆ భూమిని ఇప్పించడానికి లేదా మరో ప్రత్యామ్నాయ మార్గం చూపడానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఈలోపే ఆయన కార్యాలయానికి వచ్చి ఇలా చేశాడని తెలిపారు.

భూ సమస్యలు పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : భూ సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం జమ్మలమడుగు మండలం సున్నపురాళ్లపల్లె గ్రామంలో నిర్వహించిన మీ భూమి - మీ హక్కు రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బరామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలు రైతులు తమ సమస్యలను ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి దృష్టికి వినతిపత్రం ద్వారా తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి,టిడిపి ఇంచార్జ్ భూపేష్ రెడ్డి రెవెన్యూ సదస్సుల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఏమైనా భూ సమస్యలు ఉంటే సదస్సులు ద్వారా తెలియజేసి పరిష్కరించుకోవాలని వారు సూచించారు. అనంతరం రైతుల నుంచి భూ సమస్యలకు సంబంధించిన అర్జీలను వారు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి, అర్బన్ సీఐ లింగప్ప,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అయ్యప్పస్వామి గ్రామోత్సవంను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కలసపాడు : మండలకేంద్రమైన కలసపాడులో రేపు బుధవారం ఉదయం జరుగు శ్రీ అయ్యప్ప స్వామి గ్రామోత్సవం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ గురుస్వామి వెంకటరత్నం మరియు అయ్యప్పస్వామి భక్త బృందం కోరారు. ఉదయం 10-35 గంటలకు మహాగణపతి పూజ, శ్రీ అయ్యప్ప స్వామికి అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు ఆలయం నందు మధ్యాహ్నం సమయంలో అన్నదానం కార్యక్రమం ఉంటుందని ఆయన అన్నారు. సాయంత్రం 2 గంటలు నుండి కన్నె స్వాములుతో పాటు అయ్యప్పస్వాములు కలిసి ఆలయం నుండి పురవీధులలో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భజన, కోలాటం తో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆయన అన్నారు. కావున భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

.. బాధ్యతగా పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి) పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాలన్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరిం చాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్క రిం చాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యల తో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదనరావు, ఎస్‌డిసి రామసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

టీ మాస్టర్ కుటుంబానికి హెల్పింగ్ మైండ్స్ బాసట

విశాలాంధ్ర-మదనపల్లె : కష్టాల్లో ఉన్న నిరుపేద టీ మాస్టర్ కుటుంబానికి హెల్పింగ్ మైండ్స్ బాసట గా నిలిచింది. తమ వంతుగా ఆర్థిక సాయం చేసి ఆదుకు ంది. స్థానిక బెంగుళూరు బస్టాండు లో 30 ఏళ్లుగా టీ మాస్టారుగా పనిచేస్తున్న సుందర్ ఎంతో మందికి సుపరిచితుడు. సుందర్ భార్య సరస్వతి అనారోగ్యం బారిన పడడంతో పరీక్షలు చేయించగా గర్భసంచి క్యాన్సర్‌గా గుర్తించారు. దీంతో బాధితుడు హెల్పింగ్ మైండ్స్‌ను ఆశ్రయించగా వారు సోమవారం రూ.21 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబకర్ సిద్దిక్ మాట్లాడుతూ టీ మాస్టర్ తన భార్య ఆరోగ్యం కోసం సంప్రదించగా చిరు సహాయంగా రూ.21వేలు ఆర్థిక సాయం చేశామన్నారు. ఇంకా పలువురు స్పందించి ఆ పేద టీ మాస్టారు కు సాయం చేసి ఆదుకోవాలని కోరారు. భవిష్యత్తులో అతను స్వయంగా టీ స్టాల్ పెట్టుకోవ డానికి చేయూతనిస్తామన్నారు. గొప్ప మనసుతో తన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబకర్ సిద్దిక్, సభ్యులు కిరణ్, ఫయాజ్, మన్సూర్ లకు టీ మాస్టర్ సుందర్ ధన్యవాదాలు తెలియజేశాడు.

గోవింద, అయ్యప్ప మలదారులకు అన్నదానం

విశాలాంధ్ర-సుండుపల్లె: మండల కేంద్రంలోని విరూపాక్షాలయంలో సోమవారం గోవింద మాలదారులు అయ్యప్ప మాలవదారులకు అన్నప్రసాదాలను నరసయ్య కుటుంబ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదానం పుణ్యకార్యమని ఈ అవకాశం తనకు కల్పించిన గోవింద, అయ్యప్ప మాలదారులకు, కృతజ్ఞతలు తెలిపారు.

సౌత్ జోన్ ఫుట్ బాల్ జట్టుకు ఆదిత్య కళాశాల విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లి సమీపంలోని పుంగనూరు రోడ్డు సందుగల ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి బి. శశి కుమార్, బీటెక్ సెకండియర్(సీఈసీ) 16-10-2024 బుదవారం కుప్పం ఇంజనీరింగ్ కళాశాల నందు జరిగిన జెఎన్టియు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఫుట్ బాల్ (మెన్) కు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్. డాక్టర్. ఎస్. రామలింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కళాశాలకు మరియు తల్లిదండ్రులకు మంచి పేరు రావాలని విద్యార్థిని అభినందించారు. కళాశాల చైర్మన్. ఆర్. రామ్మోహన్ రెడ్డి, మరియు ప్రెసిడెంట్ ఏం. నాగ మల్లారెడ్డి, ప్రిన్సిపల్. డాక్టర్. కె. సతీష్ బాబు మరియు సీఈసీ విభాగం వెంకట వరప్రసాద్, మరియు ఫిజికల్ డైరెక్టర్లు ఆర్. సురేంద్రబాబు, బి. మోసెస్ ప్రవీణ్ ఎస్.జబీవుల్ల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు తన సహచర విద్యార్థులు శశి కుమార్ ని అభినందించారు.

కరెంటు షాక్‌తో యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర-మదనపల్లె: కరెంటు షాక్‌తో ఓ యువకుడు దుర్మరణం పాలైన సంఘటన సోమవారం కురబలకోట మండలంలో జరిగింది. మృతిని కుటుంబ సభ్యులు, తోటి పనివారు తెలిపిన వివరాల మేరకు.. గుర్రంకొండ మండలం మర్రిపాడుకు చెందిన సత్తార్ కుమారుడు సాదిక్ అలీ(30) తరిగొండలో నివాసం ఉంటూ అక్కడే ఓ వెల్డింగ్ షాపును ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో కురబలకోట మండలం ఎర్రమద్దివారిపల్లికి చెందిన రమణమ్మకు రేకుల షెడ్డు అమర్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో తన పనివారు ముఖద్దర్, అమీనుల్లా, ఇబ్రహీం లతో కలిసి సాదిక్ అలీ ఎరమద్ది వారిపల్లెకు వెళ్లాడు. అక్కడ రేకుల షెడ్డు నిర్మాణం చేస్తుండగా పైన వెళ్తున్న 11 కెవి వైర్లకు పైపులు తగిలి కరెంటు షాక్‌కు గురయ్యాడు. ఈ ప్రమాదంలో సాదికాలీ తీవ్రంగా గాయపడగా, మిగతా ముగ్గురు స్వల్పంగా గాయపడ్డారు. స్థానికులు వెంటనే బాధితులను మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు సాదిక్ అలీ మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు తెలిపారు. మిగతా ముగ్గురు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతుడికి భార్య ఆయేషా ఉంది. కుటుంబానికి ఆసరాగా ఉన్న సాదిక్ అలీ మృతి చెందడంతో ఆ కుటుంబం వీధిన పడింది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు ఆసుపత్రికి చేరుకుని బోరున విలపించారు. ఈ మేరకు ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కార్మికుల

సమ్మె కాలపు హామీల అమలుకు జీవో విడుదల చేయాలి

జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలి: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ

విశాలాంధ్ర-మదనపల్లె: గత ప్రభుత్వంలో చేపట్టిన మున్సిపల్ కార్మికుల సమ్మె కాలపు హామీల అమలుకు కూటమి ప్రభుత్వం జీవో విడుదల చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వర్రి సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం ఆధ్వర్యంలో మదనపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వర్రి సురేష్ కుమార్ , మస్తాన్ లు మాట్లాడుతూ ఔట్సోర్సింగ్ కార్మికుల పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని కోరారు. ఇంజనీరింగ్ విభాగ కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని పెండింగ్లో ఉన్న సరెండర్ లీవుల ఎన్క్యాష్మెంట్ విడుదల చేయాలని కోరారు . అన్నమయ్య జిల్లాలో మున్సిపాలిటీలలో రోజు రోజుకు పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పారిశుద్ధ్య, ఇంజనీరింగ్ కార్మికుల సంఖ్యను పెంచాలని, కరోనా సమయంలో తీసుకున్న డైలీ వేజెస్ వర్కర్స్ కు ఆప్కాస్ వర్కర్స్ తో సమానంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి నాగరాజు, ఉపాధ్యక్షులు పృథ్వీరాజ్, సహాయ కార్యదర్శి, ముబారక్ ట్రెజరర్ ఇంద్రాణి, వంశీ, కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

సంస్కృతీ సంప్రదాయాలకు నిదర్శనం సోనియాగాంధీ : కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువ

విశాలాంధ్ర-పులివెందుల: భారతీయ సంస్కృతీ సంప్రదా యాలకు నిలువెత్తు నిదర్శనం సోనియాగాంధీ అని పులివెందుల అసెంబ్లీ కాంగ్రెస్ ఇన్‌చార్జి ధ్రువకుమార్‌రెడ్డి కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకులు కట్ చేసి వృద్ధులకు కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలోని లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ రెడ్డి, రాజారెడ్డి, సాయి కుమార్, అశోక్, సురేష్, వినోద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన అధికారికి రైతుల వినతి

విశాలాంధ్ర-సుండుపల్లె: మామిడి మరియు పండ్ల తోటల పంటలకు సంబంధించి రైతులు ప్రతి ఎకరాకు 2250 ఇన్సూరెన్స్ కట్టుకోమని తెలిపారు.అయితే అయితే గత నాలుగు, ఐదు సంవత్సరాలుగా మామిడి తోటల పంటలు చీడ పీడలు ఎక్కువై రైతులు ఆదాయం లేకుండా కోల్పోయారని తోటలు దుక్కి దున్నుకో వడానికి మందులు పిచికారీ చేసుకోవడానికి కూడా డబ్బులు లేక ఆర్థికంగా దీనవస్థలో ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వం రైతుల విషయంలో సంవత్సర బీమాను తగ్గించాలని ఎకరాకు ఐదు వందలు రూపాయలు చెల్లించే విధంగా చూడాలని ప్రభుత్వానికి ఉద్యానవన శాఖ మండల అధికారికి వినతిపత్రాన్ని రైతు సంఘం నాయకులు సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతు సేవా సంగం అధ్యక్షులు సుబ్బరామరాజు,అమ్మునాయక్,జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్,తెలుగుదేశం నాయకులు ఆనంద రెడ్డి,ఆనంద్ నాయక్, సుబ్బారాయుడు, జయరామ్, రైతు సేవా కేంద్రం కార్యాలయ సిబ్బంది మరియు రైతులు,తెలుగుదేశం, జనసేన, బీజేపీ,నాయకులు, పాల్గొన్నారు.

త్యాగానికి మారుపేరు సోనియా : తులసి రెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి, రాజ్యసభ సభ్యురాలు సోనియాగాంధీ త్యాగానికి మారుపేరు అని ఎరాజ్య సభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ప్రశంసించారు. వేంపల్లిలో సోమవారం కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ 78 వ పుట్టిన రోజును నిరాడంబరంగా నిర్వహించారు.అమ్మ అనాథ వృద్ధుల ఆశ్రమంలో పండ్లు,బ్రెడ్లు పంచిపెట్టారు.ఎఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ 2004 నుంచి 2014 వరకు 10 సంవత్సరాల కాలంలో అవకాశం వచ్చినా ప్రధాన మంత్రి పదవి తీసుకోలేదన్నారు. భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం సోనియమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి,చెన్నకేశవ, ఉత్తన్న, రమణ, నాగరాజు, వెంకటేష్, మహబూబ్ బాషా,బాలం సుబ్బరాయుడు, ఆరుసేర్ల సుబ్బ రాయుడు,బద్రి,వేమయ్య, మదార్ పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం: వేలూరు

విశాలాంధ్ర-పులివెందుల: రక్తదానం మరొక రికి ప్రాణదానమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార మాజీ ప్రతినిధి వేలూరు శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకొని కడప డిసిసి కార్యాలయంలో సోమవారం ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన పులివెందుల మండల సమన్వయకర్త కేతిరెడ్డి తిరుపాల్ రెడ్డి కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోనియమ్మ పుట్టినరోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. కాంగ్రెస్‌తోనే విభజన అంశాలు సాధ్యమన్నారు. 2014లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చివుంటే ఈ పాటికి విభజన అంశాలు ఎప్పుడో నెరవేరేవన్నారు. ఎప్పటికైనా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.

అవినీతి ఉద్యమంలో పాలుపంచుకుంటే

అన్నిటా సమగ్రాభివృద్ధి: జెవివి

విశాలాంధ్ర-పులివెందుల: ప్రభుత్వాలు, ప్రైవేటు సంస్థలు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, కార్మికులు, మీడియా వ్యక్తులు కలిసి కట్టుగా అవినీతి ఉద్యమంలో పాలుపంచుకుంటేనే అన్నిటా సమగ్రాభివృద్ధి సాధ్యమని జనవిజ్ఞానవేదిక జాతీయ సమాచార కార్యదర్శి సనావుల్లా పేర్కొన్నారు. అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతియేటా డిసెంబరు 9వ తేదీన అంతర్జాతీయ దినోత్సవం జరుపుకుంటున్నారన్నారు. 2003 అక్టోబరు 31న ఐక్యరాజ్య సమితి నిర్వహించిన అవినీతి వ్యతిరేక సదస్సు ద్వారా ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. మనదేశాన్ని మనమే రక్షించుకునే దిశగా ప్రతి ఒక్కరూ అవినీతికి వ్యతిరేకంగా ప్రతిన బూనాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు.

విభిన్నప్రతిభావంతులే నిజమైన విజేతలు: ఛైర్మన్

విశాలాంధ్ర-పులివెందుల: భారతదేశ కీర్తిప్రతిష్టలను విశ్వ వ్యాప్తంగా ఇనుమడింపజేసిన విభిన్న ప్రతిభావంతులే నిజమైన విజేతలను మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ వికలాంగుల వారోత్సవాలను పురస్కరించుకుని పులివెందుల పట్టణం ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూ నిటీ భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన దినోత్సవ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 2024 ప్యారిస్ ఒలంపిక్స్ లో అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న 117 మందితో కూడిన సకలాంగుల భారతజట్టు క్రీడాకారులు, వివిధ క్రీడాంశాలలో పోటీపడి, కేవలం ఒక రజతము, 5 కాంశ్య పతకాలతో సహా మొత్తం ఆరుమెడల్స్ మాత్రమే సాధిస్తే, అదే 2024లో ప్యారిస్ లో జరిగిన వికలాంగుల ప్యారా ఒలంపిక్స్ పోటీలలో కేవలం 84 మందితో కూడిన అవయవాలులేని దివ్యాంగులైన భారత అథ్లెట్లు, క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి, ప్రపంచంలోని వివిద దేశాల క్రీడాకారులతో పోటీపడి, తమవంతు శాయశక్తులా పోరాడి, 7 స్వర్ణ పతకాలు, 9 రజత , 13 కాంశ్య పతకాలతో మొత్తం 29 ఒలంపిక్ పతకాలు సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం వైసీపీ నాయకుడు సింగిల్ విండో ఈశ్వరయ్య సమకూర్చిన లగేజి ట్రాలీ బ్యాగులను వరప్రసాద్ చేతులమీదుగా 30 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షులు రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

మిట్స్‌లో సైబర్ సెక్యూరిటీలో

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంపై గెస్ట్ లెక్చర్

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ , మదనపల్లె నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (సైబర్ సెక్యూరిటీ) వారు సైబర్ సెక్యూరిటీలో ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ ప్రభావంపై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి సైబర్ సెక్యూరిటీలో ప్రభావంపై గెస్ట్ లెక్చర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గేట్‌వే సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్,వ్యవస్థాపకుడు సిఈఓ, శరవణ ముత్తు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచం వేగవంతమైన టెక్నాలజీ తో మారుతున్నందున సాంకేతికతను స్వీకరించే వ్యాపారాలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వినోదం, కొత్త ఉత్పత్తులు మరియు వ్యాపారం డిజిటలైజేషన్ అభివృద్ధిని వేగవంతం చేసినారని, డిజిటల్ యుగం దాని అనేక ప్రయోజనాలు మరియు సౌకర్యాలతో పాటు అనేక నష్టాలను కలిగి ఉన్నదని మీ వ్యక్తిగత సమాచారాన్ని కోల్పోయే అవకాశం ఉన్న అతిపెద్ద మరియు అత్యంత హానికరమైన ప్రమాదాలలో ఒకటి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మరియు విభాగాధిపతి డాక్టర్ గంగాదేవి, కో ఆర్డినేటర్ ఎం,ముత్తురసు, కనిష్క, రిసోర్స్ పర్సన్, ప్రేమకుమార్, సైబర్ ఔత్సాహికులు పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో అవగాహన

విశాలాంధ్ర-కడప : సోమవారంనాడు మహిళా శిశు సంక్షేమ శాఖ, ప్రాజెక్ట్ డైరెక్టర్ కడప ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా కడప పట్టణంలోని విద్యమందిర్ బాల బాలికలకు మంచి స్పర్శ చెడు స్పర్శ, చైల్డ్ రైట్స్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి లీగల్ ఆఫీసర్ సునీత రాజు తెలియచేయడం జరిగింది. మంచి చెడులని గ్రహిస్తూ అవగాహతో నడుచుకోవాలి అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త లక్ష్మీ ప్రసన్న, మహిళా పోలీస్ లు సరోజినీ రెడ్డి, మాధవి మరియు పాఠశాల అధ్యాపకులు పాల్గొనడం జరిగినది.

గర్భవతులకు వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-నందలూరు: ప్రధానమంత్రి సురక్షిత అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 36 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రభుత్వ వైద్యాధికారులు డాక్టర్ శరత్ కమల్, డాక్టర్ విశ్వనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ గర్భవతులకు బిపి ,రక్త పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేశారు. 29 మంది గర్భవతులను గైనకాలజిస్ట్ డాక్టర్ మస్తానమ్మ స్కానింగ్ నిర్వహించి వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలిపారు. ఈ సందర్భంగా రాయల్ సేవా సమితి సభ్యులు భరత్,నరేష్, పెంచలయ్య రాము, గంధం గంగాధర్, నరేష్, పెంచలయ్య ల ఆధ్వర్యంలో గర్భిణులకు, ఆశ కార్యకర్తలకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ వెంకటనారాయణ, సూపర్వైజర్ సునీల్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మోడీ అండతో అదానీ అరాచకాలు..

కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటులో పాలకుల మోసం తగదు

కడప ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసనలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ

విశాలాంధ్ర-కడప రూరల్ : గౌతమ్ ఆదాని కంపెనీల ఏజెంట్‌గా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని, అందుకే అదానీ విద్యుత్ కుంభకోణాలపై ప్రతిపక్ష పార్టీల ఎంపీలు జాయింట్ పార్లమెంట్ కమిటీ వేయాలని డిమాండ్ చేస్తున్నా మోడీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కాలయాపన చేస్తున్నదని సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకటశివ మండిపడ్డారు. సోమవారం కడప ఆర్డీవో కార్యాలయం వద్ద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సిపిఐ ఆందోళన చేపట్టింది. కడపలో వెంటనే ఉక్కు ఫ్యాక్టరీ నిర్మించాలని, రాష్ట్రంలో పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, ఆదానీ-జగన్ ప్రభుత్వం మధ్య జరిగిన విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకట శివ మాట్లాడుతూ విభజన చట్టంలోని కడప ఉక్కు ఫ్యాక్టరీ అంశం కేంద్ర ప్రభుత్వం ముందు లేదని నిసిగ్గుగా కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి పార్లమెంటులో ప్రకటించడం దారుణమన్నారు. ప్రభుత్వ రంగ సంస్థ సెయిల్ ఆధ్వర్యంలో కడప జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మిస్తామని రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచినప్పటికీ, కేంద్ర రాష్ట్ర పాలక ప్రభుత్వాలు నిర్దిష్ట హామీలు ఇచ్చినప్పటికీ ఇప్పటికీ పాలక ప్రభుత్వాలు చేస్తున్న మోసం అంతా ఇంతా కాదని ఆందోళన వ్యక్తం చేశారు. కడప ఉక్కు ఏర్పాటును విస్మరిస్తే బిజెపి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పతనం తప్పదన్నారు. కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా సిపిఐ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.సుబ్రహ్మణ్యం, నగర సహాయ కార్యదర్శులు కేసీ బాదుల్లా, ఉద్దె మద్దిలేటి, నగర కార్యవర్గ సభ్యులు సావంత్ సుధాకర్, పి మల్లికార్జున, గౌస్, లింగన్న, నాగిరెడ్డి, ఆచారమ్మ దేవి, యేసు రత్నం, ఓబులయ్య, నరసమ్మ, మునెమ్మ, పకీరప్ప, తిరుపాలు ,కృష్ణ, రాముడు, దస్తగిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

ఎమ్మెల్యే షాజహాన్ బాషా

విశాలాంధ్ర-మదనపల్లె : మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం చేశారు. సోమవారం మునిసిపాలిటీ పరిధిలోని 31 వార్డులో రెండు మురుగునీటి కాలువలు, 33వ వార్డులో ఒక సీసీ రోడ్డు నిర్మాణానికి ఛైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి, కమిషనర్ కే.ప్రమీలతో కలిసి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం అవలంభించిన విధానాలతో మున్సిపాలిటీ అభివృద్ధి పూర్తిగా కుంటుబడిందన్నారు. మున్సిపాలిటీకి సంబంధించిన నిధులు పక్కదారి పట్టించడంతో ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత పరిస్థితులను ఒక్కొక్కటిగా చక్కదిద్దుతున్నామన్నారు. ఇక మదనపల్లె మున్సిపాలిటలోని 35 వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతమిస్తున్నామన్నారు. ఇందుకు తగినన్ని నిధులు కేటాయిస్తున్నామని స్పష్టం చేశారు. అనంతరం ఛైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి మాట్లాడుతూ పార్టీలకతీతంగా మున్సిపాలిటీని అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ఇందుకు ఎమ్మెల్యే సహాయ సహకారాలు తీసుకుంటామన్నారు. నిధులు మంజూరులో అన్ని వార్డులకు సమ ప్రాధాన్యత కల్పిస్తామని ఆమె స్పష్టం చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేకి 31వ వార్డు ఇంఛార్జ్ తమ్మిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ రజిని నరేంద్ర, టిడిపి నాయకులు తమ్మిశెట్టి రామకృష్ణ, జెసిబి మధుసూదన్ రెడ్డి, ముసలి కుంట నాగయ్య, బెల్లె రెడ్డి ప్రసాద్, బీదం గురునాథ్ యాదవ్, బొమ్మిశెట్టి పురుషోత్తం, రాటకొండ శ్రీనివాసులు నాయుడు, దుబ్బిగాళ్ల భాస్కర్, జయచంద్ర, ఎమ్మార్పీఎస్ ఆరేటి వాసు, మంజునాథ్, నాగమణి పాల్గొన్నారు.

పార్టీని బూత్ స్థాయిలో పటిష్టం చేయాలి

బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు

విశాలాంధ్ర -రాజంపేట: భారతీయ జనతా పార్టీని రాజంపేట నియోజకవర్గంలో పోలింగ్ బూత్ స్థాయి నుండి ప్రతిష్టం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల్ జిల్లా ఇన్చార్జి, కర్నూలు ఎన్నికల అధికారి పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు. సోమవారం రాజంపేట పట్టణంలోని రామ్ నగర్ లో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పోతు గుంట రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బిజెపి పోలింగ్ బూత్ ఎన్నిక నిర్వహణ, రాజంపేటలోని రామ్ నగర్ 6వ వార్డ్ పోలింగ్ బూత్ అధ్యక్షులుగా పి.మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకొని, అనంతరం బూత్ కమిటీని వేయడం జరిగింది. ఈ సందర్భంగా పోతు గుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ పార్టీని భూత్ స్థాయి నుండి పటిష్టపరుచుకోవాలనే ఉద్దేశంతో సంస్థాగత ఎన్నికలు ప్రతి ఆరు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగానే సభ్యత్వము క్రియాశీలక సభ్యత్వము పూర్తయిన పోలింగ్ బూత్ లో బూత్ కమిటీలు ఎన్నుకోవడం జరుగుతుందనిఅన్నారు. అనంతరం మండల అధ్యక్షులు, మండల కమిటీ లు నియమించడం జరుగుతుందని తెలిపారు. దేశంలో దాదాపు ఎక్కువ రాష్ట్రాల్లో బిజెపి మరియు దాని మిత్రపక్షాలు అధికారంలో ఉన్నాయని, దేశం అభివృద్ధి వైపు పరుగులు తీస్తుందని, ప్రపంచంలోనే అతి ఎక్కువ సభ్యులు గల పార్టీ భారతీయ జనతా పార్టీ అని, అందులో మనందరం భాగస్వామ్యం కావడం మన అదృష్టం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఇసుకపై అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లోకి తీసుకువెళదాం

నల్లారి కిషోర్ తోనే పీలేరు నియోజకవర్గం అభివృద్ధి

విశాలాంధ్ర-గుర్రంకొండ: ప్రభుత్వం చేపట్టిన విధానాలే ఇసుకకు శ్రీరామరక్షణ అని రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నౌషాద్ టిడిపి యువ నాయకుడు చంద్రబాబు తెలిపారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతోనే ఇసుకను గ్రామాలలో తరలించాలని అలాంటి లేని పక్షంలో ప్రభుత్వ అధికారులు చట్టపరమైన చర్యలు చేపడతారు అన్నారు . నల్లారి కుటుంబంతోనే నియోజవర్గ అభివృద్ధి జరిగిందని అలాగే ఐదు సంవత్సరాల్లో మరింత అభివృద్ధి చేయుటకు పీలేరు శాసనసభలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు . ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు

నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు : మంత్రి

విశాలాంధ్ర-రామాపురం : రామాపురం మండలంలో నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మడ్డిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పాత రామాపురంలో నూతన బోరును మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... రాయచోటి నియోజకవర్గంలో శాశ్వత నీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చెప్పడం జరుగు తుం దన్నారు. దీంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ప్రాధాన్యత క్రమంలో నూతన బోర్లు వేసి మోటార్ బిగించి గ్రామాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని రాబోయే రోజులలో పూర్తి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చెప్పడం జరుగుతుందని. మంత్రివర్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పిస్తాం

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బాలికల హక్కుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ అవగాహన ముఖ్య అతిథులుగా హాజరైన సునీత ప్రొటెక్షన్ ఆఫీసర్,జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఈ సమావేశంలో ఉద్దేశించి వారు జిల్లా మహిళ శిశు సంక్షేమ సాధికార అధికారిని లక్ష్మి ఆదేశాల మేరకు అన్ని పాఠశాలల్లో జిల్లా వ్యాప్తంగా బాలికలకు అవగాహన కార్యక్రమాల ద్వారా బాలికల హక్కులు గురించి, రక్షించడం బాలికను ఉన్నత చదువు చదివిస్తాం బాల్యవివాహాల వల్ల కలుగు పరిణామాల గురించి మంచి అలవాట్ల గురించి అవగాహన కల్పించడమైనది.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శారదా దేవి మాట్లాడుతూ పిల్లలకు 1098 అందిస్తున్న సేవలు 1098 నెంబర్, పిల్లలకు చెడు స్పర్శ మంచి స్పర్శ శుభ్రత, పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు నిర్మల, ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలికలను చదివించి పురుషులతో సమానంగా సమాజంలో తిరిగే విధంగా చూడాలన్నారు. తల్లిదండ్రులు బాలికలను చదివించే విషయంలో కొంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

..బాధితులకు న్యాయం చేయండి

(మొదటి పేజీ తరువాయి) అవసరం ఉంది. ఫిర్యాదుల పరిష్కారంలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా, పూర్తి స్థాయి పరిశీలనతో విచారించి సమర్ధవంతమైన పరిష్కారం తీసుకోవాలి. ఈ కార్యక్రమంలో , అదనపు కమిషనర్ రాకేష్ చంద్రం , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ధనలక్ష్మి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నారాయణస్వామి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్. చంద్రశేఖర్, సిటీ ప్లానర్ రమణ, అధికారులు పాల్గొన్నారు.

నట్టల నివారణకు మందులు నిజమేనా?

వేసినట్టు రికార్డులు చూపిస్తున్న అధికారులు

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లె : రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలు, మేకలు ఆరోగ్యకరంగా ఉండేందుకు సంవత్సరానికి రెండుసార్లు నట్టల నివారణ టీకాలు వేస్తారు. అయితే ఈ నవంబర్ మాసంలో ఎక్కువగా తుఫానులు వల్ల వర్షాలు ఎక్కువగా కురిశాయి. దీంతో చిన్న జీవాలకు నట్టల నివారణ టీకాలు వెయ్యాలి. నవంబర్ మాసంలో 16వ తేదీ నుంచి నవంబర్ 31 తేదీ వరకు ప్రతి గ్రామంలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయాలి. అయితే లక్కిరెడ్డిపల్లి మండలంలో నవంబర్ 16వ తేదీన మద్దిరేవుల వంకగడ్డ రాచపల్లిలో మాత్రం ఏర్పాటు చేసి 20 జీవాలకు గొర్రెలకు నట్టల నివారణ మందులు వేశారు. మళ్లీ ఏ గ్రామంలో గాని పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గొర్రెలకు గాని మేకలకు గాని నట్టల నివారణ వందలు వేసిన పాపాన పోలేదు. అయితే రికార్డుల ప్రకారం అన్ని గ్రామాలలో నట్టల నివారణ మందులు వేశామని అధికారులు చెబుతున్నారు. మండల వ్యాప్తంగా గొర్రెలు మేకలు 79,000 జీవాలు ఉన్నాయి. అందులో 70 291 జీవాలకు నట్టల నివారణ మందులు వేశామని అధికారులు చెబుతున్నారు. గ్రామాలకు వెళ్లి గొర్రెలకు చెందిన రైతులను విచారించగా ఎవరు గానీ మన గ్రామంలో రాలేదని మా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయలేదని జీవాల రైతులు చెబుతున్నారు. ఈ నట్టల నివారణ మందులు ఒక్కొక్క జీవంకు ఆరు రూపాయలు వస్తుందని ఇక్కడే గాని గ్రామాలలో గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు వేయలేదని గొర్రెల కాపరులు చెబుతున్నారు. లక్కిరెడ్డి పల్లె సమీపంలోని అనంతపురం హరిజనవాడలోని శివయ్య అనే రైతుకు 50 గొర్రెలు ఉన్నాయి. ఒక్క గొర్రెకు కూడా ఇంతవరకు నట్టల నివారణ మందులు వేయలేదని చెబుతున్నారు. చౌటుపల్లి గొల్లపల్లిలో 500 పైగా గొర్రెలు ఉన్నాయి. ఒక్క గొర్రెకు కూడా నట్టల నివారణ మందులు వెయ్యలేదని గొర్రెల కాపరులు వెంకటనారాయణ, రామయ్య, వెంకటకృష్ణయ్యలు తెలిపారు. ఇది ఇలా ఉండగా పశువైద్య అధికారులు ఎక్కడ గాని వైద్య శిబిరాలు పెట్టకుండా గొర్రెలకు నట్టల నివారణ మందులు వేయకుండా రికార్డులు చూపిస్తున్నారని గొర్రెల కాపరులు అంటున్నారు. ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు నట్టల నివారణ టీకాలపై సమగ్ర విచారణ చేపట్టాలని పశువుల రైతులు కోరుతున్నారు.

ఏ అధికారి మా ఇంటి వద్దకు రాలేదు

నాకు 50 గొర్రెలు ఉన్నాయి. ఏ ఒక్కరోజు కూడా ఏ అధికారి మా ఇంటికి వచ్చి జీవాలకు మందులు వేయలేదు. వర్షాకాలంలో మందులు డబ్బులు పెట్టు కొని వేసి జీవాలను బతికించుకున్నాను. నట్టల నివారణ మందులు ఎవరే గాని మా ఇంటికి వచ్చి వేయలేదు.

వెంకటనారాయణ, గొల్లపల్లి, అనంతపురం

శ్రీనివాసుల రెడ్డిపై మండిపడ్డ కార్పొరేటర్లు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : తెలుగుదేశం పార్టీ కడప జిల్లా ఇన్చార్జి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి పై వైసీపీ కార్పొరేటర్లు కడప నగరంలో నీటి కొరత ఉందంటూ చేసిన అసత్య ఆరోపణలపై ఈ వార్డు కన్నా వెళ్దాం అంటూ సవాల్ ఈ మేరకు సోమవారం కడప నగరపాలక సంస్థల ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడు తూ. 70ఏళ్ళ చరిత్రలో ఎవరు నీటి సమస్య తీర్చే ప్రయత్నం చేయలేదన్నారు. కడపకు నీరు ఇచ్చిన ఘనత దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి అన్నారు. నీరు రావడం లేదంటున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు దమ్ముంటే ప్రజల్లోకి వస్తే అక్కడ ప్రజలనే అడుగుదాం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమృత్ పథకం కింద 523కోట్లు నిధులు తెచ్చిన ఘనత వైసీపీ ప్రభుత్వం దే అన్నారు.మరి ఆ పనులు చేయించుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న మీకు లేదా. అని ప్రశ్నించారు. కాంటాక్ట్ ఎవరు తీసుకున్న మెడలు వంచి పని చేయించుకునే బాధ్యత అధికారంలో ఉన్న మీది కాదా. అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.వైఎస్ హయాంలో సోమశిల జలాశయం నుంచి నీటి కేటాయింపులు జరిగితే అడ్డుకున్నది మీ పార్టీ నేత సోమిరెడ్డి కాదా. అని ప్రశ్నించారు. అప్పట్లో కాంగ్రెస్ తో కుమ్మక్కై అప్పటి సీఎం రోశయ్యతో జీవో ను రద్దు చేయించింది మీ టీడీపీ నేత సోమిరెడ్డిది కాదా. అని దుయ్యబట్టారు. మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషను బేవకూఫ్ అంటూ సంభోదించిన శ్రీనివాసుల రెడ్డి విజ్ఞతకే వదిలేస్తున్నాంఆరు నెలల కాలంలో మీరు ఎన్ని నిధులు తెచ్చారో చెప్పగలరా.. అమృత్ పథకం పనులు చేపించాల్సిన బాధ్యత మీది కాదా శ్రీనివాసులు రెడ్డి. అని ప్రశ్నించారు. మళ్ళి మీరు నీళ్ల గురించి మాట్లాడుతుంటే ప్రజలే అస్యహించు కుంటున్నారు..చెత్త పన్ను వసూలు చేయవద్దని చెప్పిన ఎమ్మెల్యే ఇప్పటి వరకు ఎందుకు జీవో తేలేదనీ ప్రశ్నించారు. ఈ సమావేశంలో. కార్పొరేటర్లు షఫీ,అరిఫుల్ల, గౌస్ బాషా (చాక్లెట్) అజ్మతుల్లా ఖాన్, మగుల్ బాషా, ఐస్ క్రీమ్ రవి, సానపు రెడ్డి శివ కోటిరెడ్డి, రెడ్డి ప్రసాద్, ప్రసాద్ రెడ్డి, సుబ్బారెడ్డి, కిరణ్, సుబ్బరాయుడు, పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులంతా గెలిచి తీరాలి

విశాలాంధ్ర - అట్లూరు: రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు రోజుల్లో డిసెంబర్ 14వ తేదీన జరగబోతున్న సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థులంతా గెలిచి తీరాలని బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. దాదాపు 10 సంవత్సరాల విరామం తర్వాత జరుగుతున్న ఎన్నికల్లో అన్నిచోట్ల గెలవడం ద్వారా ప్రభుత్వం బలం చాటాలని ఆయన సూచించారు. బద్వేల్ పట్టణంలోని మంచూరునివాసంలో ఎన్నికల కు సంబంధించి ఆదివారం, సోమవారం అట్లూరు మండలం, బద్వేల్ మండల నాయకులతో ఆయన సమావేశమై ఎన్నికలపై దిశా నిర్దేశం చేశారు. సాగునీటి సంఘాల్లో సభ్యులుగా ఎవరు పోటీ చేయాలి, అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎవరిని ఎన్నుకోవాలనే విషయమై కార్యకర్తలు, నాయకులతో చర్చించారు. మరీముఖ్యంగా కూటమి శ్రేణుల భాగస్వామ్యం ఉండేలా సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. సమయం తక్కువగా ఉన్నందున అందరూ కలిసికట్టుగా ఎలాంటి పొరపాట్లకు తావివ్వరాదని సూచించారు. ఎన్నికల్లో రైతుల సంక్షేమం కోసం పాటుపడే వారిని గెలిపించుకోవాలని ఆ దిశగా శ్రేణులంతా పార్టీ నిర్ణయం మాజీ శాసనసభ్యులు విజయమ్మ, నియోజకవర్గ సమన్వయకర్త యువ నాయకుడు రితీష్ రెడ్డి, ఆదేశాల మేరకు ముందుకు సాగాలని మంచూరు సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

ఎస్సీ ఎస్టీలను ప్రమాదంలోకి నెడుతున్న ప్రభుత్వాలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : ప్రస్తుత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ ఎస్టీలను ప్రమాదంలోకి నెట్టేస్తున్నాయని దళిత ఫోరం నేత బూసిపాటి కిషోర్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు కడపలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ తరతరాలుగా దళితులు ఎదుర్కొంటున్న అవమానాలకు అడ్డుకట్ట వేయగల ఆయుధం ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టంగా తాము భావిస్తున్నామన్నారు. ఈ చట్టం ఉందన్న భయంతోనైనా వివక్ష, దాడులు కొంత మేరకు తగ్గే అవకాశం ఉందని ఆయన చెప్పారు. కానీ కొంతమంది రాజకీయ నాయకుల స్వార్థ బుద్ధితో తప్పుడు విధానాలతో ఇప్పుడు చట్టానికి ముప్పు పరిణామించింది అన్నారు ఈ చట్టాన్ని మనం కాపాడుకో లేకపోతే దళితులకు ఇక రక్షణే ఉండదన్నారు రాజకీయ ప్రలోబలం తలకోకుండా చట్టం పరిరక్షణ దేయంగా ప్రతి ఒక్క దళితుడు కలిసి రా వాలన్నారు. ఈ సమావేశంలో దళిత ఫోరం నాయకులు కరుణాకర్, అఖిల భారత అంబేద్కర్ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు డాక్టర్ పి పెంచలయ్య, ఇతరులు పాల్గొన్నారు.

మానవ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

విశాలాంధ్ర -రాజంపేట: మానవ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని ఉమ్మడి జిల్లా చైర్మన్ డాక్టర్ డేవిడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 10వ తేదీ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మానవ హక్కులపై అన్ని వర్గాలవారు అవగాహన పెంచుకోవాలన్నారు. యూనివర్సల్ ప్రకటన ఆఫ్ హ్యూమన్ రైట్స్ లేదా (యూన్. డి. హెచ్. ఆర్) ఐక్యరాజ్య సమితి ఆమోదించిన చరిత్రత్మక పత్రం 1948 డిసెంబర్ 10 ఫ్రాన్స్ లోని -పారిస్ లోని అలైస్ డి చైలోట్ జరిగిన ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం మూడవ సెషన్ సాబ్ తీర్మానం -217 గా దీన్ని ఆమోదించిందన్నారు. ఐక్యరాజ్యసమితిలో అప్పటి 58 మంది సభ్యులలో, 48 మంది అనుకూలంగా ఓటు వేశారన్నారు. అయితే ఈ చట్టాన్ని ఎవరు వ్యతిరేకించలేదని, 8 మంది ఓటింగ్ కు దూరంగా ఉన్నారన్నారు.

ఇద్దరు ఓటు, ఇలా ఎన్నో మానవ హక్కుల పైన ప్రతిపాదనలు జరిగాయన్నారు. నేటి యువత చట్టాలపై అవగాహన పెంచుకున్నప్పుడే దేశం అన్ని రంగాలలో ముందుకు సాగుతాదన్నారు. ఉమ్మడి కడప జిల్లాలో కూడా మానవ హక్కుల చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

అదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీల అవినీతి పై విచారణ జరిపించాలి

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.ఎల్ వెంకటేష్ డిమాండ్

విశాలాంధ్ర- పీలేరు: దేశంలో ఆంగ్లేయులు చేసిన దోపిడీ కన్నా ఆదోని చేసిన దోపిడీనే ఎక్కువ అని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ అన్నారు.ఆదానితో విద్యుత్ అక్రమ ఒప్పందాన్ని రద్దు చేసి ఆదోని గ్రూప్ ఆఫ్ కంపెనీల అవినీతిపైన విచారణ జరిపించి పెంచిన విద్యుత్ ఛార్జింగ్ తగ్గించాలని సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు కె.వి పల్లి మండల తాసిల్దార్ క్రాంతి కుమార్ గారికి సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి ఎల్ వెంకటేష్ ఆధ్వర్యంలో తిమ్మాపురం గ్రామ సచివాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చిన్నా, చెంగన్న, సూరమ్మ ,మంగమ్మ, పెద్దన్న దొర తదితరులు పాల్గొన్నారు.

సౌదీలోని మక్కాలో దొరికిన శాంసంగ్ సెల్ఫోన్

విశాలాంధ్ర -పీలేరు : సౌదీ అరేబియా దేశంలోని మక్కా మసీదు ఉమ్రా కోసం వెళ్లిన పీలేరుకు చెందిన ఫేమస్ ఫర్నిచర్ యజమాని బోధేశాకు జారిపోయిన శాంసంగ్ సెల్ఫోన్ విశాలాంధ్ర క్యాలెండర్ యాడ్ ప్రొఫైల్ ప్రకారంగా ఆయనకు దక్కడంతో ఆయన ఆనందానికి హద్దులు లేకుండా హాట్సాఫ్ గా విశాలాంధ్ర అని చమత్కరించారు వివరాలు లోకి వెళితే పీలేరు పట్టణంలోని అగ్రగామిగాఉన్న రెండు బ్రాంచీలు ఎల్బీఎస్ రోడ్డు లోని ఫేమస్ ఫర్నిచర్ మరియు కడప రోడ్డులోని మరో బ్రాంచ్ ఫేమస్ ఫర్నిచర్ రెండు శాఖలను నిర్వాహకుడు బోధేశా నిర్వహిస్తున్నారు ఈ నేపథ్యంలో గత సంవత్సరం యావత్ ముస్లిం సోదరులు సౌదీ అరేబియాలోని మక్కా మసీదు నందు ఉమ్రాకు వెళుతుండడం సర్వసాధారణం ఈ తరుణంలో పీలేరుకు చెందిన ఫేమస్ బోదేశా మక్కాకు వెళ్లి ఆ దేశంలోని కుబా మసీదు నందు ప్రార్థన చేసి హడావుడిగా ఇండియాకు చేరుకునేందుకు ఎయిర్ పోర్టుకు 175 కిలోమీటర్లు దాటిన తర్వాత సెల్ ఫోన్ తనది జారిపోయిందని గ్రహించారు. అక్కడి కారు డ్రైవర్ చరవాణి తీసుకొని తన చరవాణికీ కాల్ చేయడంతో మసీదులోని ఓ అరబిక్ చెందిన షెట్ కు సెల్ఫోన్ దొరికింది. అందులో 2024 కు చెందిన విశాలాంధ్ర క్యాలెండర్ లో ఫేమస్ ఫర్నిచర్ ఆయన ఫోటోతో సహాసెల్ ఫోన్ లో ప్రొఫైల్ ఉండడంతో అందులో ఫోన్ నెంబర్ కూడా ఉండడంతో ఆ సెట్ బోదశ కాల్ చేయడంతో సెట్ కాల్ లిఫ్ట్ చేసి తమ ఫోన్ తన వద్ద ఉందని నిర్ధారించుటకు రమ్మన్నారుఅప్పటికే 175 కిలోమీటర్లు దాటినా బోదేశ 200 రియల్ డబ్బులు(ఇండియా కరెన్సీ 4,514) చెల్లించి మక్కాలోని కూబ మసీదు వద్దకు వెళ్లాడు లొకేషన్ ప్రకారంగా అతని సెల్ ఫోన్ దగ్గరకు వెళ్లడంతో అతనిది అని నిర్ధారించుకొని ఆ దేశానికి చెందిన సేటు సెల్ఫోన్ ఇచ్చాడు ఈ సందర్భంగా ఈ సెల్ఫోన్ జారిపోయిన సందర్భంగా విశాలాంధ్ర క్యాలెండర్ లో ఇచ్చిన యాడ్ ప్రొఫైల్ మూలంగా దొరికిందని అక్కడున్న సెట్ మహమ్మద్ ఖాసిక్, పీలేరుకు చెందిన ఫేమస్ ఫర్నిచర్ నిర్వాహకులు బోధేశా హ్యాట్సాఫ్ విశాలాంధ్ర అని కొనియాడారు.

పలు వార్డులలో కమిషనర్ పర్యటన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మున్సిపల్ కమీషనర్ వి.మల్లికార్జున పట్టణ పర్యటనలో భాగంగా స్థానిక టీబీ రోడ్డునందు ఒకటవ డివిజన్ పారిశుధ్య కార్మికుల మాస్టర్ పాయింట్ను సందర్శించారు. అలాగే మున్సిపల్ ఆఫీస్ నందు నాలుగో డివిజన్లోని మలేరియా మాస్టర్ పాయింట్ను పరిశీలించారు. విజయనగరం వీధి మోటు వద్ద ఉన్న కాలువలో పూడికలను పారిశుధ్య కార్మికులచే తొలగించారు. అదేవిధంగా టీబీ రోడ్డులోని అన్నా క్యాంటీన్లో ఉదయం టిఫిన్ నాణ్యతను పరిశీలించి క్యాంటీన్ శుభ్రంగా ఉంచుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అలగే స్థానిక సుబ్బిరెడ్డి కొట్టాల నందు కాలువల నందు నీరు రోడ్డు మీదకి వచ్చుచున్నదని స్థానికులు తెలుపగా అక్కడ పరిశీలించి నీరు బయటికి రాకుండా చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధించిన శానిటేషన్ విభాగం, ఇంజనీరింగ్ విభాగాలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు నూర్ బాషా, వి.సుబ్బరాయుడు, అసిస్టెంట్ ఇంజనీర్ కె.సురేంద్రనాథ్ రెడ్డిలు పాల్గొన్నారు.

మంత్రి సవితకు పుష్పగుచ్ఛం అందిస్తున్న చల్లా

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు రూరల్ పరిధిలోని దొరసానిపల్లెలో రెవెన్యూ సదస్సుకు ముఖ్య అతిధులుగా హాజరైన జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవితకు తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి పట్టణంలో ప్రముఖ వ్యక్తులలో చల్లా రాజగోపాల్ ఒకరని మంత్రి సవితకు పరిచయం చేశారు.

భూ సమస్యలు పరిష్కరించేందుకే రెవెన్యూ సదస్సులు : జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న భూ సమస్యలు పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశారని జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత పేర్కొన్నారు. ప్రొద్దుటూరు మండలంలోని దొరసాని పల్లె గ్రామంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ మంత్రి సవిత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 6వ తేది నుండి రెవెన్యూ సదస్సులు జరుగుతున్నాయన్నారు. మీ భూమి మీ హక్కు నినాదంతో భూములకు రక్షణ కల్పించేలా 2024చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 5ఏళ్ల కాలంలో భూ కబ్జాలు, రికార్డుల మార్పు, రీ సర్వే అంటూ రైతులలో, ప్రజలలో ఆందోళనకు గురి చేసిందన్నారు. జగన్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను రద్దు చేయడం జరిగిందన్నారు. తాత, ముత్తాతల కాలం నుండి ఉన్న భూములను జగన్మోహన్ రెడ్డి ల్యాండ్ టైటిటింగ్ ద్వారా కాజేసే ప్రయత్నాన్ని ప్రజలు తిప్పికొట్టారన్నారు. గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను తెలుగు దేశం ప్రభుత్వంలో ప్రజలకు మేలు చేసే ప్రయత్నంలో భాగమేనన్నారు. భూ సమస్యలున్న వారు ఇప్పటికిప్పుడే అధికారులు పరిష్కరించేందుకు కృషి చేస్తారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేశారన్నారు. ఉచిత ఇసుక విధానం,

పేదల కడుపు నింపేందుకు అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. అలాగే మంత్రి నారా లోకేష్ విదేశాలు వెల్లి పరిశ్రమలు స్థాపనకు పెట్టుబడి దారులను ఆహ్వానించడంతో పాటు రాష్ట్రంలో నిరుద్యోగులకు విద్యావకాశాల కల్పనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండబడిన ప్రజలు తమకు సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరించుకునేందుకు ఇదొక చక్కని అవకాశం అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు సీఎం సురేష్ నాయుడు, రాష్ట్ర కార్యదర్శి కొండారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, సర్పంచ్ అరవ మునివర, ఈశ్వరమ్మ, జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్, ఆర్డీఓ సాయి శ్రీ, తహసీల్దార్ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-కొండాపురం: గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు చేపట్టడం జరిగిందని కొండాపురం డిప్యూటి తహసీల్దార్ మీనా కుమారి పేర్కొన్నారు. ఇందులో భాగంగా సోమవారం మండలంలోని బుక్కపట్నం, కె.బోమ్మేపల్లి గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సంధర్భంగా ప్రజల నుండి పలు వినతిపత్రాలు, ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి సమస్య 45రోజుల్లో పరిష్కారం అయ్యే విధంగా ప్రభుత్వం నిర్ణయం చేయడం జరిగిందని తెలియజేశారు. కావున గ్రామాల్లోని భూ సమస్యలకు తొందరలోనే పరిష్కారం దొరుకుతుందని వివరించారు. ముఖ్యంగా భూ అక్రమణలు, పొలం సరి హద్దు సమస్యలు తదితర వాటి గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేశ్వర రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి పెద్దన్న, కార్యాలయ సిబ్బంది కేశవరెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీ మేరకు భూములు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర- కొండాపురం: కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలకు సాగుకు అనుకూలంగా ఉండే ప్రభుత్వ భూములు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఎదుట సీపీఐ జిల్లా అధ్యక్షులు గాలి చంద్ర ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మనోహర్ బాబు, ఏఐటీయూసీ మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్దఎత్తున కార్మికులు మద్దతు ప్రకటించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ కొండాపురం మండలంలో గండికోట ప్రాజెక్టు నిర్మాణం వల్ల వేలాది ఎకరాలు ముంపునకు గురి కావడంతో ఇక్కడ వ్యవసాయ రైతులు, రైతు కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం వెంటనే భూములు కేటాయించాలని కోరారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి -మాజీ మంత్రి పెద్దిరెడ్డి

విశాలాంధ్ర-పీలేరు: వైసిపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉద్ఘాటించారు.ఈ సందర్భంగా పీలేరు సర్పంచ్ హబీబ్ భాషా మాజీ మంత్రి పెద్దిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూ వైసిపి పార్టీ బలోపేతానికి గ్రామీణ స్థాయి నుండి ప్రతి వైసీపీ కార్యకర్త కృషి చేయాలని సర్పంచ్ హబీబ్ బాషా కు ఉద్బోధించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను విస్మరించిందని గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు లబ్ధికూర్చే విధంగా చేశారని ప్రతి వైసీపీ కార్యకర్త ఇప్పట్నుంచే ప్రజల్లోకి అవగాహన కల్పించి చైతన్యం కల్పించాలని అన్నారు పీలేరు సర్పంచ్ హబీబ్ బాషా తోపాటు 16వ వార్డు సభ్యులు అభిద్ పాల్గొన్నారు.

స్టేట్ మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ను కలిసిన మోదీన్ బాషా

విశాలాంధ్ర- పీలేరు : ఆంధ్రప్రదేశ్ స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన మౌలానా షేక్ ముస్తక్ అహ్మద్ ను పీలేరుకు చెందిన టిడిపి ముస్లిమ్స్ మైనార్టీ యూత్ నాయకుడు పీలేరు మండల టిడిపి ఉపాధ్యక్షుడు మోదిన్ భాష(బుజ్జు) కలిశారు ఈ సందర్భంగా మోదిన్ భాష మాట్లాడుతూ టిడిపి హయాంలోనే ముస్లింలకు సముచిత స్థానం కలదని తమ నాయకుడు పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ముస్లింల పట్ల ప్రత్యేక చొరవ చూపడంతో ముస్లిమ్స్ మైనార్టీలకు పదవులు దక్కుతున్నాయని ఉద్ఘాటించారు ముస్లిం సమస్యలను స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్కు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుటకు కృషి చేయాలని తెలిపామని అన్నారు.

ఇర్ఫాన్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పట్టణంలోని స్థానిక రామేశ్వరంలో ఉన్న వికాస్ విహార్లో ప్రత్యేక అవసరాల మానసిక దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇర్ఫాన్ బాష సందర్శించి సోనియా గాంధి జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సంధభ్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు పండ్లు, బిస్కట్లు, చాక్లేట్లు, ఫలహారాలను అందించారు. అనంతరం వికాస్ విహార్ శిక్షణా కేంద్రం వివరాలను అడిగి తెలుసుకొని ఆ శిక్షణా కేంద్రానికి తగిన స్థలం నిర్మాణాలపై కృషి చేస్తానని నిర్వాహకులకు హామీ ఇచ్చారు. అధికారులను సంప్రదించి ప్రభుత్వం నుండి వచ్చే సహాయాన్ని అందేలా చస్తామని అన్నారు. సాధారణ విధ్యార్థులకు విద్య నేర్పించడమే కష్టమైన సంధర్భంలో మానసిక స్థిరత్వం లేని పిల్లల్లో మానసిక స్థైర్యాన్ని నింపుతూ వారి మానసిక స్థితిని అనుసరించి విద్య నేర్పిస్తున్న శిక్షకులను అభినందించారు. అలాంటి పిల్లలకు తగిన సహకారం అందిస్తే వారు ఉజ్వలమైన

భవిష్యత్తుని అందుకుంటారని మనిషి ఎదుగులకు శారీరక మానసిక వైకల్యం అవరోధం కాబోదని ఈ విశయాలపై హెలెన్ కిల్లర్ గణిత బ్రహ్మ లకోజి సంజీవరాయ శర్మ హాకిన్స్ వంటి వారు నిరూపించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కేంద్ర నిర్వాహకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కాంగ్రెస్ నాయకులు గోసంగి సుబ్బారెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్ కింగ్‌డమ్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ప్రొద్దుటూరు పట్టణం మైదుకూరు రోడ్డులోని లక్ష్మినగర్ ఎదురుగా కార్ కింగ్‌డమ్ నూతన షోరూంను ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ కార్ కింగ్‌డమ్‌ను నూతన షోరూం ప్రారంభం కావడం ప్రొద్దుటూరు పరిసర ప్రాంతంలోని కార్ల యజమానులకు శుభదాయకం అన్నారు. ఈ షోరూం నందు కారు పర్‌ఫ్యూమ్స్, ఫ్లోర్ మ్యాట్, ఎక్స్ట్రా ఫిట్టింగ్ స్పీకర్లు, మ్యూజిక్ సిస్టమ్, బేస్‌బ్యాండ్ షీట్ ఐటమ్స్ అందుబాటులో ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి, షోరూం పార్టనర్‌లు ఇర్ఫాన్, జాఫర్, రోహిత్‌లతో పాటు పట్టణంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

శ్రీభుజంగేశ్వరస్వామి ఆలయంలో చోరీపై ఇఓ ఫిర్యాదు

విశాలాంధ్ర - రైల్వే కోడూరు : మండల కేంద్రంలోని శ్రీభుజంగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున గుర్తు తెలియని దుండగులు స్వామికి భక్తులు వేసే కానుకలు ఉండే ఉండి తాళాన్ని పగులకొట్టి అందులోని లక్షలాది రూపాయలు నగదు దోచుకెళ్లారని అర్చకులు బోయలకుంట్ల పవన్ కుమార్ శర్మ తక్షణం సంబంధిత ఇఓ కొండారెడ్డి కి సమాచారం అందించారు. తక్షణం ఇఓ వచ్చి చోరీ జరిగిన ప్రాంతాన్ని అన్ని కోణాల్లో పరిశోధించి వివరాలు సేకరించి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.చిల్లర నాణాలను వదిలేసి నోట్లను దోచుకెళ్లారని పోలీసులకు తెలిపారు. సిసి పుటేజీల ద్వారా నిందితులను గుర్తించి పట్టుకుని కఠినంగా శిక్షించాలని పోలీసులను కోరారు. ఎస్ఐ నవీన్ బాబు ను వివరణ కోరగా ఆలయ ఇఓ కొండారెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సిసి పుటేజీల ద్వారా గుర్తించి నిందితులను పట్టుకుని కఠినంగా శిక్షిస్తామని ఎస్ఐ సమాదానం ఇచ్చారు. చోరీపై అన్ని కోణాలలో దర్యాప్తును వేగవంతం చేశామన్నారు.

మిడ్ డే మీల్స్‌పై విచారణ చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర-సిద్ధవటం : మండలంలోని పోలీస్ పటాలయంలో డిసెంబర్ 7వ తేదీన జరిగిన ఉపాధ్యాయుల తల్లిదండ్రుల, పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు, మధ్యాహ్నం అందిస్తున్న భోజనం నాణ్యత లోపం ఉందని పిల్లల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మిడ్ డే మీల్స్ నాణ్యత లోపం గుర్తించి సోమవారం విచారణ చేపట్టారు. విద్యా కమిటీ సభ్యులు వంట ఏజెన్సీ వారిని పలుమార్లు మందలించి నాణ్యత పెంచాలని తెలియజేసిన వారి ధోరణి మారలేదని విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత లేదని వెంటనే తొలగించాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి-2 అరుణ మాట్లాడుతూ మెనూ లోపం ఉందని పలువురు ఫిర్యాదు చేయడంతో అధికారులు ఆదేశాలతో విచారణ జరిపి,నివేదిక, జిల్లా విద్యాశాఖ అధికారికి పంపించామనిఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ తాసిల్దార్ మాధవిలత, ఇంచార్జ్ ఎంపీడీవో, మొహతాజ్ యాస్మిన్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, ప్రసాద్, హెడ్మాస్టర్, నాగ ముని రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ హరి, కృష్ణయ్య, కో ఆప్షన్ సభ్యులు కృష్ణ యాదవ్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

భాషా, సాహిత్య సంపద పరిరక్షణ అందరి బాధ్యత : కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : భాషా, సాహిత్య సంపదను భావితరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన బాధ్యత.. అందరిపై ఉందని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం కడప సి.పి.బ్రౌన్ సాహిత్య పరిశోధన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సందర్శించారు. ముందుగా యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రంలో.. జానుమద్ది సాహితీపీఠం వారి సౌజన్యంతో ప్రతిష్టించిన తెలుగు సూర్యుడు, తెలుగు భాషా సముపార్జకుడు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్ విగ్రహాన్ని పరిశీలించారు. అనంతరం.. సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్రాలను ఒక్కొక్కటిగా తిలకించారు. అంతేకాకుండా.. గ్రంథాలయంలో నిక్షిప్తం చేసిన అమూల్యమైన, వెల కట్టలేని పురాతన తాళపత్ర గ్రంథ నిధిని, పరిశోధనా గ్రంథాలను, పలు రకాల గ్రంథాలను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలుగు బాషా సాహితీ సౌరభంలో మణి దీపంలా వెలుగొందుతున్న సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రాన్ని సందర్శించడం తనకు చాలా సంతృప్తినిచ్చిందన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం అనుబంధంగా ఉన్న.. సి.పి.బ్రౌన్ బాషా పరిశోధనా కేంద్రం విస్తరణాభివృద్ధికి, యూనివర్సిటీ భాషా పరిశోధక యంత్రాంగం చేస్తున్న సేవలు అభినందనీయం అన్నారు. అనంతరం.. ఆదరణ, ఔన్నత్యాన్ని కోల్పోయే స్థితిలో ఉన్న తెలుగు భాష సాహిత్యాన్ని.. పునర్లిఖించిన ఆంగ్లేయ సాహితీ శిఖరం.. "చార్లెస్ ఫిలిప్ బ్రౌన్" అని ఆయన సేవలు తెలుగు భాషా సాహితీవేత్తలకు ఆదర్శనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, కే ఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, బ్రౌన్ గ్రంథాలయ సలహామండలి సభ్యులు జానమద్ది విజయభాస్కర్, బ్రౌన్ గ్రంథాలయ సంచాలకులు డా. జి. పార్వతి, లైబ్రరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రహదారి కోతలు, గుంతలకు మరమ్మత్తులు

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : ఈమధ్య కురిసిన భారీ వర్షాలకు రాజధాని అమరావతికి వెళ్లే ప్రధాన రహదారి అయిన పట్టణంలోని వరికుంట్ల బస్‌స్టాండ్, పోలీస్ స్టేషన్, గాంధీ బొమ్మ సర్కిల్ ప్రాంతాల్లో రోడ్డు కోతలు, గుంతలు ఏర్పడి వాహనదారులు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఆర్అండ్ బి అధికారులు కూడా ఏమాత్రం పట్టించుకోకపోవడంతో స్పందించిన మేజర్ పంచాయితీ సర్పంచ్ యనమల సుధాకర్ వెంటనే ఆప్రాంతాలకు చేరుకొని దగ్గరుండి తన స్వంత ఖర్చులతో కాంక్రీట్ వేయించి మరమ్మత్తులు చేయించడం జరిగింది. సర్పంచ్ సుధాకర్‌ను ప్రజలు అభినందించారు. పోరుమామిళ్ల పంచాయతీ పరిధిలో ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు వున్నా, అసౌకర్యంగా వున్న తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే వెంటనే పరిష్కరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో లేత్ మిషన్ షరీఫ్, వార్డు మెంబెర్ దర్వేష్, జూనియర్ అసిస్టెంట్ సుదర్శన్, వెంకటయ్య, కృష్ణ, ఖాసింపీరా, రెహమాన్, పంప్ ఆపరేటర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

భార్యభర్తల అదృశ్యం -కేసు నమోదు

విశాలాంధ్ర -మైలవరం : భార్య భర్తల అదృశ్యం పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ సుందర్ రెడ్డి విలేఖరులకు తెలిపారు. వివరాలోకి వెళితే.. మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ కథనం మేరకు గూడెంచెరువు గ్రామానికి చెందిన చౌడం వెంకట సుబ్బయ్య కుమార్తె రాజేశ్వరి (20) సం. దొమ్మరానంద్యాల గ్రామానికి చెందిన గంజికుంట రాము సంవత్సరం క్రితం వివాహం జరిగింది. ఇరువురు భార్యభర్తలు దొమ్మరనంద్యాల గ్రామంలో నివాసం వుంటున్నారు. కానీ 7వ తేదీ శనివారం నుండి మొబైల్ ఫోన్స్ స్విచ్ ఆఫ్ చేసుకొని ఉండటంతో రాజేశ్వరి తండ్రి వెంకట సుబ్బయ్య దొమ్మరనంద్యాలకు రాగ ఎక్కడ కనిపించకపోవడంతో మైలవరం పోలీస్ స్టేషన్లో తన కూతురు, అల్లుడు కనిపించలేదని మైలవరం సబ్ ఇన్స్పెక్టర్‌కు సోమవారం ఉదయం పిర్యాదు చేశారు. వెంటనే సబ్ ఇన్స్పెక్టర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు విలేఖరులకు తెలిపారు. ఎవరికైనా ఇరువురి ఆచూకీ తెలిస్తే మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్ 9121100608 కు సమాచారం అందించాలని ఎస్ఐ కోరారు.

చిన్నారులకు పౌష్టికాహారాలు పంపిణీ

విశాలాంధ్ర -రాజంపేట: స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సోమవారం ఐ సి టి సి సెంటర్‌లో కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో 13 మంది చిన్నారులకు , 6 మంది సంరక్షకులకు నెలకు సరిపడా పౌష్టికాహారాన్ని పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమానికి రైల్వే కోడూరు వడయారాజుల సేవా సంఘం తరపున దాతృత్వం చేశారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ నరసింహ రాజు మాట్లాడుతూ హెచ్ఐవి బారిన పడిన చిన్నారులకు దాతల అందిస్తున్న సహకారం వెలకట్టలేనిది అన్నారు.ఇదే స్ఫూర్తితో మరి కొంత మంది దాతలు ముందుకొచ్చి సేవా కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ హెచ్ ఐ వి బాదితులు మందు లతో పాటు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ అనిల్ , ఐసీటీసి ఎం ఓ శుభశ్రీ , టి సి భాను ,కాంచన తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయ కురాలు, రాజ్య సభ సభ్యురాలు, త్యాగానికి మారుపేరు అయిన కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ 78వ పుట్టిన రోజును పురస్కరించు కుని సోమవారం ఓల్డ్ రిమ్స్ నందుగల అల్-షిఫా మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో, డిసిసి అధ్యక్షురాలు ఎన్‌డి విజయ జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విజయజ్యోతి మాట్లాడుతూ సోనియాగాంధీ గారు 2004 నుంచి 2014 వరకు 10 సంవత్సరాల కాలంలో అవకాశం వచ్చినా ప్రధాన మంత్రి పదవి తీసుకోలేదన్నారు. భారతీయ సంస్కృతీ,సాంప్రదాయాలకు నిరాడం బరతకు నిలువెత్తు నిదర్శనం సోనియమ్మ అన్నారు. ప్రపంచం లోనే అత్యంత ప్రభావ శీలురులలో ఒకరిగా అనేకసార్లు ఎంపిక చేయబడిందన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామిక, లౌకిక, సామ్య వాద పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీకి 21 సంవత్సరాలు జాతీయ అధ్యక్షురాలిగా వుండడం గర్వకారణ మన్నారు. 6 సార్లు లోక్‌సభ ఎంపీగా ఒకసారి రాజ్యసభ యంపిగా ఎన్నికయ్యా రన్నారు. జాతీయ ఉపాధిహామీ పథకం, విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రతా చట్టం సోనియా గాంధీ మానస పథకాలన్నారు. అనం తరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బండి జకరయ్య, పీస్ గౌస్ పీర్, హరి ప్రసాద్, సుశీల్ కుమార్, డాక్టర్ అన్వర్, మైనుద్దీన్, శ్యామలమ్మ, సంజయ్ కాంత, నాగరత్నగౌడ్, సిరాజుద్దీన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బలిజ,కాపు,తెలగ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలి శెట్టి హరిప్రసాద్

విశాలాంధ్ర -బద్వేలు : బద్వేల్ పట్టణంలోని బలిజ సేవ సంఘం కార్యాలయానికి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బాలి శెట్టి హరిప్రసాద్, కడప మాజీ కార్పొరేటర్ బండి బాబు విచ్చేసి సభ్యులందరికీ ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ 22వ తేదీన మేడా కళ్యాణ మండపంలో జరగబోయే బలిజ,కాపు,తెలగ ఆత్మీయ సమావేశానికి ప్రతి ఒక్కరూ విచ్చేసి విజయవంతం చేయవలసిందిగా తెలపడం జరిగింది అనంతరం బలిజ సంఘం అధ్యక్షుడు సింగంశెట్టి వెంకటసుబ్బయ్య వారు మాట్లాడుతూ కాపు భవనం కోసం స్థలాన్ని కేటాయించాలని మరియు భవనానికి కావాల్సిన నిధులను సమకూర్చాలని తెలిపారు దానితోపాటు కాపు కార్పొరేషన్ కింద ప్రతి ఒక్కరికి లోన్లు వచ్చేలాగా ఏర్పాటు చేయాలని ప్రత్యేకంగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కొరపాటి సురేంద్ర, ప్రధాన కార్యదర్శి కొంకుల రమణ, డా. కొంకుల రాంబాబు,మాజీ బలిజసంఘం అధ్యక్షుడు డివి వెంకటేశ్వర్లు,నానబాల వెంకటేశ్వర్లు,లకిడి విజయభాస్కర్, కొంకుల రవి,కాలవపల్లి సర్పంచ్ శ్రీను, బాచికాల శ్రీనివాసులు,పెద్ది సుధాకర్, కె.ఆర్ తరపున గుర్రాలహరి, తోట రాము,బలిజ సంఘం సభ్యులు తదుపరులు పాల్గొన్నారు.

పరిశ్రమలపై పన్ను ఏమిటో..!

అధికారుల అనాలోచిత నిర్ణయాలు- పన్ను వసూళ్లలో 70వ స్థానం

సవరిస్తే 30వ స్థానానికి అవకాశం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పురపాలిక పరిధి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో గల నాపరాళ్ల పాలీషింగ్ యూనిట్ల పరిశ్రమపై పురపాలిక యంత్రాంగం గతంలో విధించిన పన్నుల కారణంగా పన్నుల వసూళ్ల జాబితాలో ఎర్రగుంట్లకు సరైన స్థానం లభించలేదన్న వాదన వినిపిస్తోంది. 2015-16లో అప్పటి అధికారుల అనాలోచిత నిర్ణయమే ఇందుకు కారణం అని చెప్పవచ్చు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాపరాయి పరిశ్రమకు ఎర్రగుంట్ల ఖ్యాతి గడించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జిల్లా పరిశ్రమల శాఖ కోగటం రస్తాలో రైతుల నుండి భూమి కొనుగోలు చేసి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు స్థలాలు కేటాయించింది. చాలా మంది ఇక్కడ నాపరాయి పరిశ్రమలను ఏర్పాటు చేసుకున్నారు. ఇందుకు సంబందించి ఆయా పరిశ్రమల సామర్థ్యాన్ని బట్టి ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఏపీఐఐసీ) రూ.2వేల నుండి రూ.10వేల వరకు ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐలా) పేరిట పన్నులు వసూలు చేసుకోవడం జరుగుతోంది. అయితే తగుదునమ్మా అంటూ అప్పటి పురపాలిక అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఇక్కడి పరిశ్రమను పురపాలిక పరిధిలోకి తెచ్చి పన్నుల వసూళ్లకు ప్రయత్నాలు చేశారు. అయితే పరిశ్రమల యజమానులు ఐలా పన్నులు చెల్లిస్తున్న కారణంగా పురపాలికకు చెల్లించలేదు. వాస్తవానికి ఐలా పన్నుల నుండి సెక్షన్ 389 ప్రకారం ఏపీఎం యాక్టు 1965ను అనుసరించి 33% నిధులను పురపాలిక ఖజానాకు బదలాయించడం జరుగుతోంది. మరోవైపు 2015-16 నుండి ఈ పరిశ్రమలను పురపాలిక పరిదిలోకి తెచ్చిన నేపథ్యంలో రూ.94 లక్షల అసలు, వడ్డీతో కలిపి రూ.1.58కోట్ల పన్ను మొత్తాలు బకాయిలు ఉన్నట్లు అంతర్జాలంలో నమోదై ఉంది. ఇటీవల జరిగిన పురపాలిక కౌన్సిల్ సమావేశంలో కూడా ఈ పరిశ్రమలను పురపాలిక జాబితా నుండి తొలగించాలని తీర్మానం కూడా ఆమోదించారు. కానీ అది కార్యరూపం దాల్చలేదు. ఈ అంశాన్ని పరిశీలిస్తే సచివాలయం, పురపాలిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, పురపాలిక రెవెన్యూ ఆఫీసర్లతో పాటు చివరగా కమీషనర్ లాగిన్‌కు రావాల్సి ఉంది. ఇందుకు సంబందించిన సాఫ్ట్‌వేర్ రూపకల్పన జరగకపోవడంతో పరిస్థితిలో మార్పు లేదు. ఫలితంగా రాష్ట్రస్థాయి పన్నుల వసూళ్లలో ఎర్రగుంట్ల పురపాలిక 70వ స్థానంలో కనిపిస్తోంది. వాస్తవానికి ఆ పరిశ్రమలను పురపాలికనుండి తొలగిస్తే వసూళ్లలో సుమారు 30వ స్థానాన్ని పొందే వీలున్నట్లు పన్నుల వసూళ్ల గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

గత నిర్ణయమే కారణం - కమీషనర్ శేషఫాణి: ఈ పరిశ్రమలను గత అధికారులు పురపాలిక పరిధిలోకి తెచ్చిన నేపథ్యంలో ఎర్రగుంట్ల పురపాలిక పన్నుల వసూళ్లలో 70వ స్థానంలో ఉందని త్వరలో ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తద్వారా రేటింగ్ మెరుగుపడే అవకాశం ఉందని మున్సిపల్ కమీషనర్ శేషఫాణి వివరించారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : నియోజక వర్గంలోని ఓబులవారి పల్లి మండలం వై కోట గ్రామ పం చాయితీ పరిధిలోని రామాలమ్మ కాలువ సమీపంలో టెంపు ల్ దగ్గర 30 లక్షల రూపాయలతో 600 మీటర్లు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఉమ్మడి కడప జిల్లా డెవల ప్మెంట్ అధారిటీ ఛైర్మెన్ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి భక్తిశ్రద్ధలతో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబివృద్ది విషయం లో అడిగిందే తడవుగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టూరిజం పథకం కింద 30 లక్షల రూపాయలు మంజూరు చేశారన్నారు. నాలుగన్నర సంవత్స రాల కాలం లో అందరి సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానానికి తీసుకొస్తామన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అబివృద్ది పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. సంక్రాంతి పండుగకు పూర్తి చేయాలని పట్టుదలతో ముందుకు పోతున్నామన్నారు. దశల వారీగా నియోజకవర్గంలోని మొత్తం అన్ని గ్రామపం చాయితీలను అబివృద్ది చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ సబ్ డివిజన్ డిఇఇ తిప్పన బాల నరసింహులు, ఎఇఇ ఆంజనేయప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టా గుండయ్యనాయుడు, గంగరాజు వెంక టేశ్వరరాజు, పొన్నాటి వాసు దేవరెడ్డి, సింగమాల మల్లిఖార్జు న రెడ్డి, హస్తి చంద్రశేఖర్ రాజు, ముప్పాల నరసింహరాజు, రాజశేఖర్ రాజు,వై కోట బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు తొలగించకపోతే చర్యలు తప్పవు

విశాలాంధ్ర- సిద్ధవటం : మండలం లోని మాధ వరం, గ్రామం, పెద్దపల్లి రెవెన్యూ పొలం, సర్వే నెంబర్,864/7 అక్రమ గృహ నిర్మాణం చేపడుతున్న ప్రదేశాన్ని సోమవారం ఇంచార్జి తహాశీల్దార్ మాధవి లత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం మాట్లాడుతూ గృహ నిర్మా ణం నిర్మించే వారికి ఎటువంటి పత్రాలు లేవని స్వచ్ఛం దంగా తొలగించకపోతే జెసిబి యంత్రాలతో గృహాన్ని తొలగించి ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకుంటామని ఆమె హెచ్చరించారు మండలంలో ఎవరైనా కూడా ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపడితే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వేమలూరులో రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర - అట్లూరు: కర్షకుల భూసమస్యల పరిష్కారమే అజెండాగా రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రెవెన్యూ సదస్సు సోమవారం మండలంలోని వేమలూరు గ్రామంలో జరిగింది. మండల తాసిల్దార్ సుబ్బ లక్ష్మమ్మ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, విఆర్ఓ సుబ్బన్న, బండయ్య లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు తమ భూ సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది ,రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని

కడప నగరపాలక కార్యాలయం వద్ద ఏఐటియుసి నిరసన

విశాలాంధ్ర-కడప రూరల్ : కడప నగరపాలక సంస్థ పరిధిలో ఆఫ్కాస్ లో పెండింగ్లో ఉన్న ఒక నెల వేతనము డైలి వేజ్ కార్మికులకు మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్ నాగసుబ్బారెడ్డి ,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు కేసి.బాదుల్లా, ఏఐటీయూసీ నగర మద్దిలేటి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్ష నరసింహులు తారక రామారావు లు డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం కడప నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద నిరసన ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ గత ప్రభుత్వ సమ్మె కాలంలో అధికారులు ఒప్పందాలు చేసుకున్న, మినిట్స్ లో ఉన్న వాటిని అమలుపరచాలని ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం 21000/- రూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ ఆప్కాస్ విధానం రద్దుచేసి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. క్రమం తప్పకుండా ప్రతి 5వ తేదీ లోపే వేతనాలు అందేటట్లు చూడాలని జనాభాకను గుణం గా శానిటేషన్ విభాగంలో కార్మికులను పెంచాలని కోరారు. సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కనీస వేతనం కార్మిక శాఖ అధికారులు చెప్పినట్లుగానే అమలుపరచాలని డిమాండ్ చేశారు. డైలీ వేజ్ కార్మికులందరికీ పని భద్రత కల్పించి ఆప్కోస్ లో చేర్చి ఈపీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ కుమార్ రెడ్డి కి,మేయర్ సురేష్ బాబు గారికి వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూని యన్ నగర ఉపాధ్యక్షులు కంచుపాటి జాన్, నాయకులు చంద్ర జనార్దన్, ఈశ్వరయ్య, విజయ్, వికాస్,సాయామ్మ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-ఖాజీపేట : రైతులకు ఉన్న భూ సమస్యలను పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని మైదుకూరు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. సోమ వారం ఖాజీపేట మండల పరిధిలోని త్రిపురవరం గ్రామంలో తహశీల్దార్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో నిర్వ హించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పుట్టా సుదాకర్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని రైతుల భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా మీ భూమి-మీహక్కు అనే నినాదంతో రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు. రైతే రాజు అన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొ న్నారు. గత వైసిపి ప్రభుత్వంలో వేల ఎకరాల ప్రజల భూములు అన్యాక్రాం తానికి గురి కావడంతో, రైతులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రెవెన్యూ సదస్సులను ప్రతి గ్రామంలో నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. 45 రోజుల్లో రైతు సమస్య పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షు డు లక్ష్మిరెడ్డి, హరినాథ్ రెడ్డి, నెల్లూరప్ప, యాదవ్, ఎంపీటీసీ దుగ్గిరెడ్డి చంద్ర భాస్కర్ రెడ్డి, నాగపట్నం రామ సుబ్బయ్య, టిడిపి నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

సమగ్రాభివృద్ధికి సమన్వయంతో ముందుకు పోదాం

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గ సమగ్రాభి వృద్ధికి సమన్వయంతో పనిచేసి ముందుకు పోదాం అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖాది గ్రామీణ పరిశ్రమల శాఖ ఛైర్మన్ కస్తూరి కోటేశ్వరచౌదరి పేర్కొన్నారు.సోమవారం చిట్వేల్ ఎంపిడిఓ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈ కెకె మాట్లాడుతూ సమగ్రాభివృద్ధిలో అదికారుల పాత్ర,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి డిసెంబర్ 12 తారీఖు నాటికి 6 నెలలు కావస్తున్నదన్నారు. ప్రభుత్వం అనేక అబివృద్ది సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికకు వచ్చే ఫిర్యాదులను స్వీకరించి తక్షణం స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.చిన్న తరహ పరిశ్రమల ఏర్పాటుపై సంబంధిత జిల్లా పరిశ్రమల అధికారులతో సమీక్షించి అర్హులకు ప్రయోజనం చేకూరే విధంగా పని చేస్తామన్నా రు. ప్రభుత్వం ప్రవేశపెట్టే వివిధ సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్ళి స్థానికులలో చైతన్యం తీసుకురావా లని కోరారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ,అన్ని శాఖల అధికారులు, కోడూరు పోలీస్ సబ్ డివిజన్ రూరల్ సిఐ పసుపుల వెంకటేశ్వర్లు,ఎస్ఐ రఘురాం పాల్గొన్నారు.